# దేవరకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**దేవరకొండ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్, ఎంపీడీవో, మున్సిపల్, పట్టణ కాంగ్రెస్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి, ఆర్డీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేక మంది సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా లభించిందన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవడంతో పాటు స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్వో, ఎంపీడీవో





డిండి ఆగస్టు 15( తెలంగాణ వాణి ప్రతినిధి) మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్వో హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో వేజన్న.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది, గ్రామ ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల: ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోనూ జెండా ఎగురవేశారు. అలాగే జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి బి. సత్యప్రసాద్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# కొమురవెల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కొమురవెల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి): సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, స్వాములపల్లి రమేష్, బొచ్చు ఎల్లయ్య, సార్ల లింగం, బత్తిని నర్సింహులు, పబ్బోజు రాములు చారి, ఏర్పుల రాజు, ఉప్పల వంశీ, దొడ్ల విష్ణుమూర్తి, మేడికుంట శ్రీనివాస్, గొడల నవీన్, దువ్వల శ్రీనివాస్, సార్ల కోల్ బాయ్ కనకయ్య, వద్దూరి రవి, ఈగ కనకరాజు, ఏదుల గణేష్, కానుగుల బాబు, లింగంపల్లి సురేష్, లింగంపల్లి బాల్ నర్సయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జెండా ఆవిష్కరణలో పాల్గొన్న తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల: ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానంలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకానికి గౌరవం సమర్పించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు.

# జమ్మికుంటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 15,(తెలంగాణ వాణి ప్రతినిధి):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక గాంధీ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 12వ వార్డులోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కూడా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, గౌరవ కౌన్సిలర్లు, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఆర్ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా పండుగ

**జమ్మికుంట, ఆగస్టు 15,(తెలంగాణ వాణి ప్రతినిధి)** పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తికేయ ఐటిఐ కళాశాల నందు అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం శరత్ కుమార్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఎనలేనివని, వారి పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన దేశ సమగ్రతను, సామరస్యాన్ని కాపాడుకోవడం పౌరులందరి ప్రాథమిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సమాజ సేవలో ఆర్యవైశ్య సంఘం ఎప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులోనూ సామాజిక కార్యకలాపాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకల్లో జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కరాటే ఛాంపియన్ సుంకరి యాదయ్యకు ఘన సన్మానం




**జమ్మికుంట (తెలంగాణ వాణి)** జమ్మికుంట పట్టణానికి చెందిన హన్షి గ్రాండ్ మాస్టర్, ఇండియా లెజెండరీ కరాటే ఛాంపియన్ సుంకరి యాదయ్యను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సుంకరి యాదయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. కరాటే రంగంలో ఆయన అందిస్తున్న సేవలు, సాధించిన విజయాలను గుర్తించి ఈ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుంకరి యాదయ్య మాట్లాడుతూ తనను ఘనంగా సన్మానించిన మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. యువత క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ వైపు దృష్టి సారించి ప్రతిభను చాటుకోవాలని, తద్వారా దేశానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డివిఆర్





**డిండి ఆగస్టు 15( తెలంగాణ వాణి ప్రతినిధి )** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల శశిధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డమీద సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ పార్టీ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 1962 పశుసంచార వాహన సిబ్బంది సేవలకు ప్రశంసా పత్రం



**ఖమ్మం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో 1962 పశుసంచార వాహన సేవల్లో అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందిని ఘనంగా సత్కరించారు. జిల్లాస్థాయిలో 1962 పశుసంచార వాహన సేవలో విశిష్ట సేవలు అందించిన వైరా 1962 వాహన సిబ్బంది డాక్టర్ సౌజన్య, కెప్టెన్ సతీష్, పేరావెట్ జగదీశ్, హెల్పర్ పఠాన్ సలీంను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసా పత్రంతో అభినందించారు. పశువులకు అత్యవసర వైద్య సేవలు అందించడంలో 1962 పశుసంచార వాహన సిబ్బందితో సమన్వయంతో





అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా అధికారులు ప్రశంసించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు ఈ గుర్తింపు లభించింది. వీరికి ప్రశంసా పత్రం అందడంతో 1962 పశుసంచార వాహన వైద్యురాలు డాక్టర్ నారపోగు నవ్య, 1962 పశుసంచార వాహన సర్వీస్ ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్, ఖమ్మం జిల్లా 1962 పశుసంచార వాహన సర్వీస్ జిల్లా మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్ అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో సేవలందించాలని ఆకాంక్షించారు.

## సరిహద్దు జవాన్‌కు నీరాజనం.. స్తంభంపల్లిలో దేశ సైనికుడికి ఘన సన్మానం

### దేశసేవే నా ఊపిరి.. పుట్టిన గడ్డపై సన్మానం పొందడం మరువలేనిది: చింతల వెంకటేష్



**వెల్గటూర్:ఆగస్టు 15 (తెలంగాణ వాణి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ రక్షణలో సైనికుడిగా నిరంతరం సేవలు అందిస్తున్న గ్రామానికి చెందిన జవాన్ చింతల వెంకటేష్‌ను ఉపాధ్యాయులు, గ్రామ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు.దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలు అందిస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని, గ్రామ బిడ్డ సైనికుడిగా దేశానికి సేవ చేయడం స్థానికులకు ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. విద్యార్థులు కూడా ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దేశసేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ భూపల్లి రాజయ్య, ఉప సర్పంచ్ యాగండ్ల గంగయ్య, వార్డు సభ్యులు పాదం అంజలి, దుబ్బ స్వామి, గణేష్, కమలాకర్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బంద్ర మౌనిక, హరి ప్రశాంత్, కాశ సురేందర్, వుంజలి పవన్, పాఠశాల పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు



**జమ్మికుంట (తెలంగాణ వాణి)** హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి, వొడితల ప్రణవ్ బాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం శివాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పొన్నగంటి మల్లయ్య, చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించి భక్తులు, ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వొడితల ప్రణవ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రణవ్ బాబు మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు